సౌతిండియా కరాటే టోర్నీలో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

జడ్చర్ల పట్టణంలో ఇటీవలే జరిగిన సౌతిండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో జిల్లా కేంద్రంలోని వీరన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటినట్లు సీనియర్ కరాటే మాస్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థులు రూప, అనూష, సంజన పాల్గొని బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను బుధవారం వీరన్నపేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎ.వెంకటేశ్వర్లు అభినందించారు. సౌత్ ఇండియా కరాటేటోర్నీలో పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి ప్రకాశ్, గోపాల్, శ్రీలత, భాస్కర్, చారి, శివలక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్ భవన్ ముట్టడిలో నాయకులు



మహబూబ్ నగర్: అదానీ ఆర్థిక అవక తవకలపై జేపీసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో బుధ వారం చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ నుంచి రాజ్ భవన్ వరకు పలువురు సీనియర్ నాయకులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ నిరసన లో ఉమ్మడి జిల్లాకు చెందిన ఏఐసీసీ కార్యదర్శి జి. చిన్నా రెడ్డి, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు ఎగబాకిన కాలుష్యం

- వాయు కాలుష్యంతో రోగాల బారిన ప్రజలు
- పంట పొలాలపై తీవ్ర ప్రభావం
- మీడియాకు సైతం అవకాశం ఇవ్వని యాజమాన్యాలు
- ఆందోళనలో ప్రజలు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పోలేపల్లిసేజ్ బాలనగర్, రాజాపూర్, జడ్చర్లకే పరిమితమైన కాలుష్యం. ఇక గ్రామాలకు ఎగబాకుతోంది. ఉపాధి కల్పన పేరుతో చిన్న పరిశ్రమల కింద అనుమతులు తీసుకొని కాలుష్యం ఎదజల్లే కంపెనీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి కంపెనీలతో ప్రజల ప్రాణాలతోపాటు పశువులు పక్షులు మృత్యువాత పడుతున్నాయి. కాలుష్యంతో పంటపొలాలపై తీవ్రప్రభావం పడుతుంది. ఎవరైనా మీడియా కంపెనీ సందర్శనకు వెళ్తే వాళె చేస్తున్న నిర్వాకం బయటపడుతుందనే ఉద్దేశంతో అనుమతులు ఇవ్వరు. ఇలాంటి కంపెనీలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రధాన నగరాల్లో కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా రబ్బరు, ఇనుము రసయానిక పరిశ్రమలు తీవ్ర కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ముఖ్యంగా పోలేపల్లి షెడ్యూల్ ఉన్న ఫార్మాకంపెనీలతో సమీప గ్రామాలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు. పోలేపల్లిలో నివసించే గిరిజనులు కాలుష్యం నీటితో అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఫార్మా కంపెనీ నుంచి వచ్చే కాలుష్యం భూమిలోకి ఇంకడంతో పంటలు ఎండిపోతున్నాయి. బాలనగర్, రాజాపూర్‌లో ఉండే కంపెనీలు సైతం ప్రాణాంతకంగా మారాయి. వెల్దండ మండల పరిధిలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే రెండు కంపెనీలున్నాయి. ముఖ్యంగా ఓం శక్తి సిల్క్ కంపెనీ నుంచి నిత్యం వాతావరణంలోకి కాలుష్యం వెదజల్లుతుంది. భూమిలోకి వ్యర్థ జలాలు గాలిలోకి పొగ మంచుతో ఈ ప్రాంత ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఎవరైనా ఈ కంపెనీలోకి వెళ్లాలని



ప్రయత్నిస్తే కంపెనీ వర్కర్లచేత దాడులు తప్పవు. మీడియాకు సైతం ప్రవేశంలేదు. కంపెనీ లోపల ఏం జరుగుతుందో అంతుచిక్కని వ్యవహారంగా కనిపిస్తుంది. ఇదే మండలం రాచూరు దగ్గర కాఫీ కంపెనీ ఉంది.

కాఫీ ఆకులను ఉడికించడానికి పోట్టును వాడుతారు. ఒక్కోసారి ఉడికిన పొట్టు గాలిలోకి వెళ్లి మనుషులు పశువులు జీవరాసుల కళ్లలో పడుతుంది. దీంతో కళ్లు ఎర్రగా మారి పొరపూర్తిగా చిట్లిపోతుంది. కొన్ని రోజుల తర్వాత కండ్లు కనబడకుండా పోతాయని తెలిపారు. ఈ రెండు కంపెనీలలో సుమారు 1500 మందికి పైగా పనిచేస్తారు. బయటి వారే కాక కంపెనీలో పనిచేస్తున్న వారు సైతం అనారోగ్యాల బారిన పడుతున్నారు. లేబర్ అధికారులు స్పందించి కంపెనీ నుంచి వచ్చే కాలుష్యాన్ని నియంత్రణ చేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నారు. కల్వకుర్తి సమీపంలో ఉండే బెల్లుషాపుల నుంచి సైతం కాలుష్యం వెదజల్లుతుంది. అలంపూర్ దగ్గర ఉండే చెరుకు కొత్తకోట దగ్గర ఉండే మద్యం కంపెనీల నుంచి మద్యంషాపు నుంచి సిమెంట్ చెరుకు కంపెనీల నుంచి సైతం కాలుష్యం వెదజల్లుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీలను నియంత్రణ చేయాలని కోరుతున్నారు.

కాలుష్య కంపెనీలను నియంత్రించాలి



జిల్లాలో కాలుష్యాన్ని వెదజల్లే కంపెనీలు చాలా ఉన్నాయి. ఈ కంపెనీలతో ప్రజల ఆరోగ్యం చెడిపోతుంది. ముఖ్యంగా మూగజీవులు, పక్షులు సైతం చనిపోతున్నాయి. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన స్పందించడం లేదు. ఇప్పటికైనా లేబర్ అధికారులు స్పందించి కంపెనీలను కాలుష్యం వెదజల్లకుండా నివారించాలి. అటువంటి కంపెనీలను మూసివేసేలా చర్యలు తీసుకోవాలి.

– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి,
వర్థం పర్వతాలు, నాగర్ కర్నూల్

పింఛన్‌కోసం ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా

నవతెలంగాణ –మహబూబ్ నగర్



హయ్యర్ పింఛన్ అమలు చేయాలని కోరుతూ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఎన్ఏసీ ఆదేశాలమేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ గేటు ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సం ఘం నాయకులు మాట్లాడుతూ.. హయ్యర్ పింఛన్‌కోసం ఎన్నో ఏళ్ల నుంచి ఆం దోళనలు, నిరసనలు చేపడుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేద న వ్యక్తం చేశారు. ప్రస్తుతం తక్కువ పింఛన్‌తో కుటుంబపోషణ భారంగా మారిందన్నారు. వెంటనే రూ.7500ల హయ్యర్ పింఛన్ అందజేయాలని కోరారు. ధర్నాలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి, రీజినల్ కార్యదర్శి భగవంతు, నాయకులు అమీనుద్దీన్, రాంచంద్రయ్య, మజీద్ ఖాన్, బుచ్చయ్య, ఫసియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు వేలం

నవ తెలంగాణ –మహబూబ్ నగర్



జిల్లా పోలీసు శాఖ తనిఖీలలో పట్టుబడ్డ, దొరికిన వాహనాలను బహిరంగ వేలం వేస్తామని ఎస్పీ ఎన్.నరసింహ తెలిపారు. ఇప్పటి వరకు పోలీసు ఆధీనంలో 174వాహనాలు ఉన్నట్లు తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించిన వివరాలను సామాజిక మాధ్యమలో ఉంచినట్లు తెలిపారు. ఇందులో 03నాలుగు చక్రాల వాహనాలు, 12 మూడు చక్రాల వాహనాలు, 159 ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు వివరించారు. వీటిని జడ్చర్లలోని పోలీసు శిక్షణా కేంద్రంలో ఉంచినట్లు తెలిపా రు. ఈ వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేసన్ నెంబర్, ఇంజన్ నెంబర్, చాసిస్ నెంబర్ ఆధారంగా గుర్తించి బాధితులకు అప్పగించడం జరుగుతుందన్నారు. సర్టిఫికెట్లు తీసుకొని జిల్లా కేంద్రంలోని నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్‌కుమార్, సంప్రదించాలని తెలిపారు.

యువకుడి అరెస్టు

హన్వాడ: మండల పరిధిలోని మునిమోక్షం గ్రామానికి చెందిన యువకుడు ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ధ్వంసం చేసిన విషయంలో రోహిత్ రెడ్డిని అరెస్టు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. హన్వాడ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మునిమోక్షంలో ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం విషయంలో అరెస్టు చేసినట్లు ఎస్సై రవి నాయక్ తెలిపారు. ఆయనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ. 20వేల విరాళం



రాజాపూర్: తిరుమలాపూర్ గ్రామం నేరాలపల్లి మైసమ్మ ఆలయ పుననిర్మాణ ప్రతిష్టాపనకు ఎంపీపీ సుశీలరమేష్‌నాయక్ తన వంతు సాయంగా రూ. 20వేలు విరాళంగా సర్పంచ్ మహేశ్వరి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అందించారు. టీఆర్ఎస్ అధ్యక్షులు పుల్లారెడ్డి, గ్రామ వార్డ్‌మెంబర్లు, డిప్యూటీ సర్పంచులు ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

బాలానగర్: మండలంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మొదటి సం వత్సరం తెలుగు మొదటిపేపర్ ప్రశాంతంగా విద్యార్థులు పరీక్షలు రాసినట్లు స్క్వాడ్ బృందం నిర్వాహకులు నాగమణి, దీపిక తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు పరీక్ష జరగనుండగా ఉదయం 8గంటల నుంచే విద్యార్థులను మండలంలోని వివిధ గ్రామాల నుంచి పరీక్షా కేంద్రానికి చేరుకు న్నారు.మొదటిరోజు 436మంది హాజరు కాగా 17మంది గైర్హాజరైయ్యారు.

మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు

నర్వ: మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏపీజీవీబీ బ్యాంక్ పరిధిలోని ఆయా గ్రామాల మైనారిటీలకు ఇంటర్వ్యూ నిర్వహించారు. బ్యాంక్ పరిధిలోని ఒక్క యూనిట్‌కు గానూ 26మంది దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం నిర్వ హించిన ఇంటర్వ్యూకి 22మంది హాజరు కాగా నలుగురు అభ్యర్థులు హాజరు కాలేదు. ఐదు గ్రామాలకు కలిపి ఉన్న బ్యాంకుకు ఒక్క యూనిట్ ఇవ్వడంపై అభ్యర్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీఓ రమేష్ కుమార్, బ్యాంకు ఫీల్డ్‌ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ బాలరాజు గౌడ్ ఆయా గ్రామాల అభ్యర్థులు పాల్గొన్నారు.

తాసిల్దార్‌కు వినతి



నవ తెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అమ్మాపూర్ రైతులకు అండగా ఉంటామని కురుమూర్తి స్వామి గుట్టకు తొవ్వుతున్న క్వారీ పనులను నిలిపి వేసేంతవరకు పోరాటం నిర్వహిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ హెచ్చరించారు. బుధవారం చిన్నచింతకుంట మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అమ్మాపూర్‌లో కురుమూర్తి స్వామి గుట్టకు తొవ్వుతున్న క్వారీ పనులు నిలిపివేయాలని చుట్టుపక్కల ఉన్న రైతుల పంటపొలాలను కాపాడాలన్నారు. గత సంవత్సరం నుంచి రైతులు తమపొలాల్లో పంటలు పండటం లేదన్నారు. రైతులు వేసుకున్న బోర్లు మొత్తం పుడుక పోతుందన్నారు. బోరు బండితో డ్రిల్లింగ్ వేయడంతో భూమి అదిరి బోర్లు పంటలు నాశనమవుతున్నాయన్నారు. క్వారీయాజమాన్యం రైతులను నిరంతరం భయపెట్టిస్తున్నారన్నారు. తక్షణమే క్వారీ తవ్వకలు నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షన మండలంలో నిరహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భగవంతు, కురుమూర్తి, బీఎస్పీ మండల అధ్యక్షుడు రవీంద్ర, రైతులు గాండ్ల శేఖర్, జనార్దన్, జర్పాటి శ్రీను, వడ్డే జనార్దన్, మైబు, జైపాల్, వినోద్, మంగశ్రీను గొల్ల, ఆంజనేయులు, అమ్మాపురం రైతులు పాల్గొన్నారు.

బేకరీలో సెక్యూరిటీ గార్డ్ అనుమానాస్పద మృతి

నవ తెలంగాణ- జడ్చర్ల



పట్టణంలో ఇటీవలే నూతనంగా ప్రారంభమైన ఓ రెస్టారెంట్ బేకరీ లో సెక్యూరిటీ గార్డు మృతదేహం బాత్‌రూమ్‌లో కుళ్లిన స్థితిలో రక్తపుమ డుగులో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన బుధవారం వెలుగుచూసింది. గతవారం నూతనంగా ప్రారంభించిన బేకరీ అండ్ రెస్టారెంట్‌లో ఇటీవల ఒక్కరోజు సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహించిన గద్వాల జిల్లా గట్టు మండలం అరగిద్ద గ్రామానికి చెందిన వడ్ల నారాయణ 45 హోటల్‌లోని రెండో అంతస్తులోని లేడీస్ బాత్రూంలో అనుమానస్ప దంగా కుళ్లిన దశలో నారాయణ మృతదేహం లభించింది. గతమూడు రోజు లుగా లేడీస్ టాయిలెట్ చిలుకు పెట్టి ఉండడంతో మహిళలు ఎవరైనా టా యిలెట్‌కు వెళ్లిఉంటారని రాము బాత్రూం డోర్‌తీయమని అడగలేదని నేడు బాత్రూంలో నుంచి దుర్వాసన వస్తుండడంతో బాత్రూం పైకి ఎక్కి చూడగా నారాయణ మృతదేహం కనిపించిందని దీంతో బేకరీ సిబ్బంది 100కు ఫోన్ చేయడంతో పోలీసులు వచ్చి ఘటనస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాదేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై లెనిన్ గౌడ్ ఘటన స్థలం వద్ద పంచనామ చేసి మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తొలగించా మని నారాయణ కుటుంబసభ్యులకు సమాచారం అందించామని తెలిపారు.

ప్రతి అంశంపై అవగాహన కల్గిఉండాలి

- జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ

తిమ్మాజీపేట: గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండి చురుకుగా వ్యవహరించాలని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణసూచించారు. తిమ్మాజిపేటలోని బుధవారం ఉపాధి హామీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి పన్ను, మిషన్ అంత్యోదయ యాప్ నిర్వహణ, జిపి యాక్షన్ ప్లాన్, మొక్కల పెంపకం విధానం, ఉపాధి పనికి వచ్చే కూలీల మోటివేషన్ ఉపాధిహామీలో సీసీరోడ్డు పనులు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు క్షుణ్ణంగా వివరించారు. పంచాయతీ కార్యదర్శిలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. అంతకుముందు పల్లెప్రకృతి వనం మొక్కల పెంపకం కేంద్రాన్ని మండల అధికారులతో కలిసి పరిశీలించారు. సమీక్ష సమావేశంలో ఎంపీడీవో కరుణశ్రీ, ఎంపీవో బ్రహ్మచారి ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

రాజాపూర్: మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల నర్సింహులు కుమార్తె శ్రీలక్ష్మీ వివాహానికి రూ. 10 వేలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించంగా వారు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కో -ఆప్షన్ నారాయణ గౌడ్, వార్డు మెంబర్ బాల్‌రాజ్, కంచన్‌పల్లి ఆంజనేయులు, గొల్లపల్లి కృష్ణయ్య, నారాయణ మండ్ల యాదయ్య, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పేపర్ లీకేజీ ఘటనలకు ప్రభుత్వానిదే బాధ్యత

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకార దర్శి రాజు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



టీఎస్‌పీఎస్‌సీ బోర్డు నిర్వహించే పరీక్షల పేపర్ లీకేజీలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకార దర్శి సిరాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలుపుతూ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపి, కారకులను కఠినంగా శిక్షించాలన్నారు. పేపర్ లీకేజీ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి, అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు టీఎస్‌పీఎస్‌సీ బోర్డును తక్షణమే ప్రక్షాళన చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి గా ఉద్యోగం నోటిఫికేషన్లు వెలువడిన తర్వాత రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థి, నిరుద్యోగులు అహర్నిశలు కష్టపడి ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్ ధ్యేయంగా ప్రిపేర్ అవుతుంటే పేపర్ లీకేజీ ఘటనలు చోటు చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. పేపర్ లీకేజ్ కి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలన్నింటిపై సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ నిర్వహించాలన్నారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే లక్ష్మణ్, జిల్లా నాయకులు కృష్ణ, శేఖర్, సురేష్, సంతోష్, రాము, నాగేష్, బాలరాజు, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటిని అలవాటు చేసుకుని జీవితాలను నాశనం చేసుకోరాదని పేట ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ అన్నారు. బుధవారం నాని పేట పట్టణంలోని బహార్ పేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని విద్యను కొనసాగించాలని తెలిపారు. జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. ప్రస్తుతం పరీక్షల సమయం సమయం వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు. బాల్య వివాహాలు చేసుకోరాదని, బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని అన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శశి కుమార్, కోర్టు సిబ్బంది, పాఠశాల బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

- మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గీత

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గీతా హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళలపై రోజురోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు మహిళలపై తగు జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. మహిళలు ఇంటి వరకే పరిమితం కాకుండా సమా జంలో జరుగుతున్న అవినీతి అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కు వడ్డీ లేని రుణాలు ఇస్తానని హామీ ఇచ్చి మోసగిచ్చిందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల మహిళలతో పెద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కన్వీనర్ గోవిందమ్మ సరస్వతి దానమ్మ పార్వతమ్మ అమృతమ్మ స్వరూప సిఐటియు జిల్లా నాయ కులు జి. వెంకట్రామా రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, కాశప్ప, దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలలో నూతన ఒరవడి : సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ- మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి



రాజకీయాలు అంటేనే స్వలభం కోసం వచ్చి ఓట్లు సంపాదిస్తారని ఇచ్చిన హామీలు మరిచి సొంత లాభం కోసమే తపిస్తారనే పేరు ఉంది. ఐదేళ్ల అధికారమిస్తే వందల ఎకరాల భూములు కబ్జాలు ఫామ్ హౌజ్‌ల నిర్మాణాలు చేసుకుంటారు. ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిది ప్రత్యేక ఒరవడి. తనకు ఏ పదవి లేకుండానే ప్రజాసేవకు పూనుకున్నాడు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా సామాన్య ప్రజలకు చేరువయ్యాడు. తాను సంపాదిం చిన దాంట్లో సగం ప్రజాసేవకే ఖర్చు చేస్తున్నాడు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా తన సేవలను విస్తృత పరచడానికి సౌలభ్యం కోసం బుధవారం ఖరీదైన మూడు కార్లు కొనుగోలు చేశాడు. ఇదివరకే 3 కారులను కొనుగోలు చేసి ప్రజాసేవ నిర్వహిస్తున్నాడు. మొత్తం ఎనిమిది కార్లను కల్వకుర్తి నియోజకవర్గం మొ త్తం తిప్పుతూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. ఈకార్ల ద్వారా అభాగ్యులకు అన్నార్తులకు సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. తమ కుటుం బం 40 సంవత్సరాలుగా రాజకీయాలు చేయడం ద్వారా ప్రజాసేవలో ఉన్నామని తెలిపారు.

వేసవిలో నర్సరీలను కాపాడాలి : ఇన్‌చార్జి కలెక్టర్



వనపర్తి : వేసవిలో మొక్కలు ఎండిపోకుండా నర్సరీలను కాపాడాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ మీటింగ్ హాల్లో ఎంపీడీవోలతో ఉపాధి హామీ పనుల నర్సరీలు నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పనులలో కూలీలను మొబలైజేషన్ చేయాలని అన్నారు. ప్రతి మండలంలో రోజుకు 1000 మంది కూలీలు పనులకు వెళ్లేలా చూడాలన్నారు. వేసవిలో నర్సరీ మొక్కలు ఎండిపోకుండా నీరు పట్టించాలని సూచించారు. షెడ్డు నెట్ ఏర్పాటు చేసి మొక్కలు పరిరక్షించాలని తెలిపారు. సీడ్ బాల్స్ తయారు చేసి మొక్కలు ప్లాంటేషన్ జరిగేలా చూడాలన్నారు. అమత్‌సర్ ఓవర్ ద్వారా నీటి సంరక్షణ చర్యలు సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు చూడాలన్నారు. రికార్డుల నిర్వహణ నర్సరీల పర్యవేక్షణ చేయాలన్నారు. ఆధార్ సీడింగ్ చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌పై చర్చించారు. ఎఫ్ టీ ఓ జనరేట్ చేయాలన్నారు. జాతీయ పంచాయతీ అవార్డు సర్టిఫికెట్స్ అందజేసేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లకు జియో సిమ్‌ను కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రవణ్ కుమార్, డీఆర్‌డీవో నరసింహులు, డీపీఓ సురేష్, డిప్యూటీ సీఈఓ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి



వనపర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ గుడికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ తల్లిని వేడుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ సారీ వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు గంధం పరంజ్యోతి శివశంకర్ లతీఫ్ చీర్ల శ్రీనివాసులు ఉన్నారు.

'చలో ఢిల్లీ' కరపత్రాల పంపిణీ



వనపర్తి : కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ కార్మికులకు కూలీలకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న తీరును ఎండగట్టేందుకు ఏప్రిల్ 5న చేపట్టే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలను పంపిణీ చేశారు. వనపర్తి మండలంలోని కిష్టగిరి దొరబై తండా, సవాయిగూడెం, నాచహళ్లి గ్రామాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. వనపర్తి సీఐటీ యూ కార్యాలయంలో గురువారం నిర్వహించే మండల సదస్సుకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పరమేశ్వరాచారి, గోపాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించే మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువస్తే రైతులు ఢిల్లీలో 14 నెలల పాటు ఎండకు ఎండుతూ వానకు నానుతూ తీవ్రమైన చలిలో ఉంటూ పోరాటం చేశారన్నారు. దాదాపు 670 మంది రైతులు చనిపోయినా, రైతులకు వ్యతిరేకమైన చట్టాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ప్రకటించాలని, ప్రభుత్వం ప్రకటించిన రేటు కంటే 50 శాతం అదనంగా రైతుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకూ ఇక్కడ నుంచి వెళ్లేదే లేదని చెప్పి ఢిల్లీలో ధర్నా చేస్తుంటే అప్పుడు నరేంద్ర మోడీ సర్కారు దిగొచ్చి ఈ మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటానని చెప్పాడన్నారు.. కానీ నేటి వరకు పార్లమెంట్లో అమలు చేయలేదన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ వ్యక్తులకు కొమ్ము కాస్తూ ఎల్ఐసి, రైల్వే వంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న తీరును, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీ పనులను 200 రోజులకు పెంచాలని, రూ.600లు రోజువారి కూలి ఇవ్వాలన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గించాలని ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే భారీ ర్యాలీకి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, చిన్న రాములు, వెంకటయ్య, నారాయణ వ్యవసాయ కూలీలు, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ వరకు పంటలకు నీరందించాలి

- జిల్లా అధ్యక్షులు రాబర్ట్



ఆత్మకూర్ : జూరాల ఎడమ కాలువ కింద జిల్లాలో వేసిన వరి పంట దాదాపు 8500 ఎకరాలు వరి పంటకు ఏప్రిల్ నెల వరకు నీరందించేందుకు వెంటనే ప్రభుత్వం అనుమతి పొందేందుకు చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు రాబర్ట్ పేర్కొన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. 85 వేల ఎకరాలు రబీలో సాగు చేశారని అన్నారు . ఈ పంటకు మార్చి నెల వరకే నీరు వదిలేందుకు ఇరిగేషన్ అడ్వైజర్ బోర్డ్ నిర్ణయించిందని,మార్చి వరకు వరిపైర్లు పొట్ట దశలో ఉంటాయని పేర్కొన్నారు. అర్థాంతరంగా నీరు బంద్ చేస్తే పంటలు ఎండి రైతులు తీవ్ర ంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. జూరాల ప్రాజెక్టు నందిమల్ల డివి జన్ ఈ ఈ జగన్మోహన్ ఏప్రిల్ వరకు నీరు అందించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి అనుమతి పొందాలని , ఇందుకు ఎమ్మెల్యేలు ,మం త్రులు సహకరించాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి కార్యాల యాల వద్ద ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలో ప్రైవేట్ స్కూల్లో ఫీజుల కోసం పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నా ఆయా పాఠశాలల యాజమా న్యాలపై తగిన చర్య తీసుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాదర్ బాషా బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రైవేట్ స్కూళ్లలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు చాలామంది ఉన్నారని, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో స్కాలర్షిప్ రీయింబర్స్ మెంట్ ఆగడం వల్ల విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులందరికీ హాల్ టికెట్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఇవ్వనిచో ప్రైవేట్ స్కూల్స్ ముందు ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు విహారయాత్రలకు తీసుకువెళ్లేటప్పుడు డీఈఓకు సమాచారం ఇవ్వకుండా నిబంధనలను గాలికి వదిలేసి అధికారుల అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ స్కూల్ కళాశాలపై నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, ఫీజుల వివరాలను బోర్డుపై ఉంచాలని డిమాండ్ చేశారు.

ఘనంగా కాన్సీరాం జయంతి



వనపర్తి రూరల్ : టీజేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కాన్సిరాం 89వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార సిద్ధాంతకర్త సమాజాన్ని తట్టి లేపిన మానవతా మూర్తిఅని, మహనీయుల ఆశయ సాధన కు నిరంతరం పరితపించి బహుజన రాజాధికారం చేపట్టాలని పోరాటం చేసిన పోరాట యోధుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూరోజు గిరిరాజ చారి, వైఎస్ఆర్పీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, విభూది ఈశ్వర్, డప్పు నాగరాజు ,వెంకటయ్య, శ్రీనివాసులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కాన్షిరాం జయంతిని పెబ్బేరు మండలంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక సుభాష్‌చౌక్‌లో కాన్సీరాం చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు గడ్డం బాలస్వామి, వనపర్తి జిల్లా ఇన్‌చార్జి గణపురం కృష్ణ హాజరై మాట్లా డారు. బహుజనులందరూ చట్టసభలలో వారి జనాభా దామాషా ప్రకారం సీట్లు పొందిన రోజు ఈ దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామస్థాయిలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీరంగా పురం ఎంపీటీసీ గూడెం ఎల్ల స్వామి, పెబ్బేరు మండల కన్వీనర్ గుడిసె రాంబాబు, మహిళా మండల కన్వీనర్ బండారి సుజాత , నాయకులు టీ అశోక్, మనోహర్, అరుణ్ కుమార్, సుబ్రహ్మణ్యం, గుమ్మడం వెంకటయ్య, రాజు,అంజి, ఆనంద్, సహదేవ్, గణపురం ఈశ్వర్ ,దినేష్, రామచందర్ పాల్గొన్నారు.

23వ వార్డులో 'కంటి వెలుగు'



వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం వనపర్తి పట్టణంలోని 23వ వార్డులో కౌన్సిలర్ నంది మల్ల భువనేశ్వరి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లా డారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినఈ కార్యక్ర మాన్ని చేపట్టిందని చెప్పారు.కార్యక్రమంలో ఆశ వర్కర్స్ సురేఖ, అంగన్ వాడీ టీచర్ రాదా,ఆర్‌పీలుమాలతి,జయమ్మ డాక్టర్లు,నర్సులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

యమ'డేంజర్'



- ప్రమాదాలకు నిలయంగా మూలమలుపులు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో వాహనదారులు, ప్రయాణికులు

నవతెలంగాణ - వీపనగండ్ల

ప్రధాన రహదారుల వెంట మూల మలుపులు వల్ల ప్రమాదాలు చోటు చేసుకున్న ఆర్అండ్‌బీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామ సమీపంలోని మధ్య ఉన్న మూలమలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. రోడ్ల పక్కన ఉన్న కంపచెట్లు ఏపుగా పెరిగిపోవ డంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న సంఘటనలు లేకపోలేదు. అలాగే ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాలు, కార్లు బోల్తా పడి ప్రమాదాల బారిన పడి కొందరూ క్షతగాత్రులుగా మారిన సంఘటనలు లేకపోలేదు. అలాగే మూలమలుపుల కారణంగా ప్రమాదాలకు గురై మృత్యువాత పడిన ఘటనలు లేకపోలేదు. పలు సంఘటనలు చోటుచేసుకుంటున్న జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని వాహనదారులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపో వడంతో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఆర్అండ్‌బీ అధికారులు బ్రిడ్జీలకు వైట్ సున్నం, అక్కడక్కడ దెబ్బతిన్న రోడ్డులకు గోతులకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టినప్పటికీ అక్కడక్కడో మళ్లీ గోతులు ఏర్పడ్డాయి. గోవర్ధనగిరి నుంచి వెల గొండ వరకు నాలుగైదు చోట్ల ములమలుపులు ఉండడంతో స్పీడ్ గా వచ్చే వాహనాలు మలుపులు తెలియక గోవర్ధనగిరి గ్రామ సమీపంలో మలుపు వద్ద గతంలో కొన్ని సంవత్సరాల కిందట జీపు బోల్తా పడి 8 మంది మృతి చెందారు. ఈ ప్రాంతంలో పెద్ద దగడ గ్రామం నుంచి పెబ్బేర్ వెళ్తున్న వ్యక్తి రాత్రిపూట బైక్ పై నుంచి పడి కిందపడి మృతి చెందాడని స్థానికులు పేర్కొంటున్నారు. వెల్టూరు నుంచి పెబ్బేరు వెళ్తూ కారు బోల్తా పడి గాయాలైన సంఘటన ఇటీవల రామా పురం బైక్ పై నుంచి వ్యక్తి కిందపడి మృతి చెందారు. మలుపుల దగ్గర సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, మలుపుల వద్ద ముళ్లచెట్లను తొలగిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని ప్రజా సంఘాల నాయకులు , వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి.. గోవర్ధనగిరి సమీపంలోని మూలమలుపులను పరిశీలించి, సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలు చోటుచే సుకోకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు, ప్రయాణికులు కోరు తున్నారు.

అధికారులు పర్యవేక్షించాలి..



ములమలుపులను అధికారులు పర్యవేక్షణ చేయాలి. గోవర్ధనగిరి గ్రామ సమీపంలో కొల్లాపూర్ వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు మూలమలుపులు ఉండడంతో వాహదారులు మూల మలుపులను గమనించక ప్రమాదాలు చోటుచే సుకుంటున్నాయి.కొందరూ గాయా లపాలై, కొందరూ ప్రాణాలు విడిచిన సంఘటనలు లేకపోలేదు. సంబంధిత జిల్లా అధి కారులు రోడ్లను పరిశీలించి, ప్రమాదాలు చోటుచేసు కోకుండా తగు చర్యలు తీసుకోవాలి.

- మేకలఆంజనేయులు, వ్యవసాయకార్మికసంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



పెబ్బేరు నుంచి కొల్లాపూర్ వెళ్లే ఆర్అండ్‌బీ ప్రధాన రోడ్డు నిరంతరం వాహనాల రద్దీగా ఉంటుంది. గోవర్ధనగిరి నుంచి కొల్లాపూర్ వెళ్లే రోడ్డు చాలాచోట్ల మలుపులతో కూడి ఉండి. రోడ్డు మధ్యలో చిన్న చిన్న గోతులు ఏర్పడ్డాయి.గోవర్ధనగిరి బ్రిడ్జ్ శిథిలా వస్థకు చేరింది.దీంతో ఎప్పుడు కూలిపోతుందో ఏ ప్రమాదం చోటు చేసుకుం టుందో తెలియని పరిస్థితి. అధికారులు స్పందించాలి.

- శంకర్, వార్డ్‌మెంబర్, గోవర్ధనగిరి.

వినియోగదారుల చైతన్యంతోనే మోసాలకు అడ్డుకట్ట

- అదనపు జూనియర్ సివిల్ జడ్జీ

నవ తెలంగాణ - వనపర్తి



వినియోగదారుల చైతన్యంతోనే మోసాలకు అడ్డుకట్ట వేయగలమని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జీ బీ.రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దత్తాయిపల్లిలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జీ మాట్లాడుతూ వస్తువుల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినియోగదారులకు అన్యాయం జరిగితే వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించి న్యాయం పొందాలని సూచించారు. లోక్ అదాలత్, ఉచిత న్యాయం, న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మహిళలు సేవలను పొందవచ్చని తెలిపారు. పిల్లలను బాగా చదివించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. న్యాయవాదులు కృష్ణయ్య, తిరుపతయ్య, ఎస్ఐ రామరాజు పాల్గొని అనేక చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. శాంతి భద్రతల పట్ల ప్రజలకు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌అదాలత్, కోర్టు సిబ్బంది, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి : ఏఐవైఎఫ్



వనపర్తి : టీఎస్పీఎస్సీ ప్రశ్నా పత్రాల లీకేజీలో సీట్‌తో కాకుండా, సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుతు బ్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింతలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిట్ రాష్ట్ర ప్రభుత్వం పంజరంలో చిలక అని, వాస్తవాలు బయ టికి రావాలన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. ఏళ్ల తరబడి ఉద్యోగ భర్తీ చేయకుండా నాంచి, ఎన్నికల ముందు నోటిఫికేషన్లు ఇచ్చిందని, మళ్లీ పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమ ర్శించారు. నిరుద్యోగ భతి ఇవ్వలేదని, ఉద్యోగాల భర్తీ చేతకాదని ఇదేం ప్రభుత్వం అని ప్రశ్నించారు. ప్రశ్నా పత్రాల లీకేజీలో నిందితులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యం చెందిన టిఎస్‌పిఎస్సీ చైర్మన్ కార్యదర్శులపై చర్య తీసుకోవాలని కోరారు. ఏఐవై ఎఫ్ నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా పోరాడుతుందని అన్నారు. విలేకరుల సమావేశంలో నాయ కులు పాల్గొన్నారు.

తాహసీల్దార్‌కు వినతి



ఆత్మకూర్ : మాదాసి కురుమలకు ఎస్సీ కుల ధ్రువపత్రాలు మంజూరు చేయవద్దని ఆత్మకూరు పట్టణానికి చెందిన దళిత ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తాహసీల్దార్ సింధూజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదాసికురుమలకు గొల్ల కురుమ సంఘం లోనే ఉన్నారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో 52 మంది మాత్రమే మాదాసి కురువ అనే ఒక తెగ ఉన్నదని తెలిపారు. గొల్ల కురుమలు అయిన వారు మాదాసి కురువ పేరు చెప్పుకొని ఎస్సీ కుల ధ్రువపత్రాలు పొందు తున్నారు.మాదాసిలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు నిలిపి వేయాలని తాహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబే ద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కిషోర్ , గౌరవ సలహా దారుడు లింగన్న, జానకి రాములు, సోంబాబు ,అనిల్ , దావీదు, దండు రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి అశోక్ ,ఉపాధ్యక్షులు నవీన్, కోశాధికారి శివ, రవి, ప్రకాష్ ,వేద ప్రకాష్ ,మహేష్, బోరెల్లి రాము, చిన్న మహేష్, సిద్ధార్థ ,అశోక్ ,మహేందర్, క్రాంతి ,కురుమన్న ,శేఖర్ ,రాజు మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎస్సై



పెబ్బేరు : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్సై జగదీశ్ రెడ్డి సూచించారు. బుధవారం పెబ్బేరు లోని కృష్ణవేణి హైస్కూల్ లో నిర్వహించిన 14వ వార్షికోత్సవంలో ఎస్సై పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సోషల్ అవేర్నెస్ అదేవిధంగా సెల్ ఫోన్ ద్వారా అనవసరమైన విషయాలను తెలుసుకోకుండా చదువుకు సంబంధించిన విషయాలకు మాత్రమే తెలుసుకోవాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ వనపర్తి జిల్లా కార్యవా హ నాగ కృష్ణ మాట్లాడుతూ పిల్లలకందరికీ కష్టసుఖాలు, కథలు, పూర్వీకుల గురించి తరచుగా పిల్లలకు వివరించాలని తల్లిదం డ్రులకు సూచించారు. ఈ సందర్భం గా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , కరస్పాండెంట్ ఎం రాఘవేందర్ గౌడ్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత..



కొత్తకోట : మండలంలోని సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎండీ ఆత్తిఖాన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో సింగిల్ విండో చైర్మన్ కొట్టం వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పద కొండు వేలకు సంబంధించి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఇం దుకు సింగిల్ విండో చైర్మన్ కొట్టం వంశిధర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రంగారెడ్డి, గ్రామ అధ్యక్షుడు రాములు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎద్దుల ఆనంద్ రెడ్డి, కర్రెన్న పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



కొత్తకోట : మండలంలోని అమడబాకుల గ్రామంలో బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా వైశాలి, ఎంఈఓ గా విద్యశ్రీ, హెచ్ఎంగా వర్షిణీ, ఈఈటీగా కిరణ్మయి,అటెండర్‌గా కృష్ణ చరణులతో పాటు పాఠశాలలో 18 మంది ఉపాధ్యాయు లుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సూర చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదివి జీవితం లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థాయికి చేరుకొని తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసు కురావాలని కోరారు. అనంతరం బోధనలో అద్భుతంగా బోధించిన వర్షిణి 5వ తరగతి మొదటి బహుమతి, నవ్యశ్రీ 5వ తరగతి రెండో బహుమతి, తేజశ్రీ 5వ తర గతి, దివ్యశ్రీ 4వ తరగతికి మూడవ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పలుస నరేందర్ గౌడ్, శ్రీలత, సీఆర్పీ దస్తగిరి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



వనపర్తి రూరల్ : ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో 26 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీఐఓ జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఇందులో 14 ప్రైవేటు కేంద్రాలు, 12 ప్రభుత్వ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రథమ సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 5853 విద్యార్థులకు గాను 5659 మంది పరీక్షకు హాజర య్యారు. 194 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.ఒకేషనల్ విభాగానికి చెందిన విద్యార్థులు 1181 విద్యార్థులకు1120 విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా 61 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను డీఐఓ తనిఖీ చేశారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సాఫీగా జరిగాయని ప్రిన్సిపాల్ రామ్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలో 108 మందికి గాను 105మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాన్ని సిట్టింగ్‌స్క్వాడ్ పరిశీలించినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వీపనగండ్ల : మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో వారంరోజుల కిందట గ్రామానికి చెందిన వడ్డే సంపంగి రంగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ తరపున చైర్మన్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5000వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో మహిళలకు కుట్టు శిక్షణ ,క్రీడా పోటీలు, నిరుపేద కుటుంబాలకు ఆర్థికసాయం అందిస్తూ వస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉడుత డబ్బా కురుమయ్య, గోవుల నాగరాజు, వడ్డే కృష్ణయ్య ఈదరాజు తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోట : కొత్తకోటకు చెందిన కే కృష్ణచారి అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం విశ్వకర్మ సంఘం తరపున బాధిత కుటుంబానికి రూ. 16వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు సురేంద్ర చారి, కోశాధికారి వీ రాఘవేంద్ర చారి, శ్రీనివాసచారి, రవికుమార్ చారి, మదనపురం భాస్కర్ చారి, కానాయిపల్లి దివాచారి, పుల్లయ్య చారి, రాజేష్ చారి, సిద్దు చారి, వెంకటేష్ చారి, ప్రచార కార్యదర్శి రమేష్ చారి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న గడువు

వనపర్తి రూరల్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాలు 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి గురువారం వరకూ గడువు ఉందని ఆర్‌సీఓ కే వనజ తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశం కోసం పరీక్ష రాయాల్సి ఉంటుందని, ఈ పరీక్ష ఏప్రిల్ 23న ఉంటుందని తెలిపారు.

రాజ్‌భవన్ ముట్టడి విజయవంతం

వనపర్తిరూరల్: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారంహైదరా బాదులో జరి గిన చలో రాజ్ భవన్ ముట్టడి విజయవంతమైందని మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తెలిపారు. ముట్టడిలో బాగంగా తెలంగాణ వ్యాప్తంగా తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు మాజీమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యా దవ్ శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాములు యాదవ్ శ్రీరంగపురం ఎంపీటీసీ ఎల్లయ్య పాల్గొన్నారు.

పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

పెబ్బేరు : తెలుగుదేశం పార్టీ జాతీయం ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ "యువగళం" పాదయాత్ర విజయవంతం కావాలని శ్రీశైలం దేవస్థానంలో నారాలోకేష్ పేరుమీదుగా ప్రత్యేక పూజలు చేశారు. చండీ హెూమం విభూతి, బ్రహ్మరంభదేవి కుంకుమార్చన తదితర కార్యక్రమాలు చేపట్టారు.శ్రీశైలం దేవస్థానం క్షేత్రపాలకుడు బైలువిరభద్రస్వామి దగ్గర త్రిశూలంను ప్రత్యేకంగా పూజ చేయించి చిత్తూరు జిల్లా తంబలపల్లి గుట్టవారి పల్లిలో పాదయాత్రలో కలసి ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర 43 వ రోజు విజయ వంతగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బాదేపల్లిరాజుగౌడ్, బ్రహ్మం , శ్రీరామ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పాదయాత్ర

- సీపీఐ జిల్లాకార్యదర్శి ఎం బాలనరసింహ



నవతెలంగాణ- కందనూలు

ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయుటకు ఇంటింటికి నినాదంతో పాదయాత్రలతో ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకుంటామని జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని, నిరుపేదలైన అర్హులకు డబుల్‌బెడ్రూం జాగా ఉన్న వాళ్లకి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఇవ్వాలని, అర్హులైన పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, రైతులకు ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేయాలన్నారు. అలాగే రైతులకు ధరణిలో తప్పుబడ్డ పాస్‌పుస్తకాలను సరిచే యాలని, నిరుద్యోగభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మండల లవారీగా ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు ఇండ్ల స్థలాలకు కేటాయిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు వార్ల వెంకటయ్య, ఎస్ఎండీ ఫయాజ్, కే కేశవులుగౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, విజయుడు, కే యేసయ్య, బాలమురళి, పి. కృష్ణాజి, మారేడు శివశంకర్, శ్రీనివాసులు, లక్ష్మీపతి, తుమ్మల శివుడు, కురుమయ్య పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి: బీఎస్ఎఫ్

నవతెలంగాణ- కందనూలు

టీఎస్‌పీఎస్‌సీ నిర్వహిస్తున్న వివిధ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర విచారణ జరిపించాలని బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేపర్ లీకేజీ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించి, అవినీతికి పాల్పడిన అధికారులను తొలగించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. టీఎస్‌పీఎస్‌సీ బోర్డును తక్షణమే ప్రక్షాళన చేయాలని కోరారు. లేనియెడల అన్ని విద్యార్థి సంఘాలు కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు.

నేడు అచ్చంపేట బందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అమ్రాబాద్ మండలం మన్ననూర్ గురుకుల పాఠశాలలో మృతి చెందిన ఏడో తరగతి విద్యార్థి నిఖిత కుటుంబానికి న్యాయం జరగాలని 16న బంద్‌కు పిలుపు ఇచ్చిన వ్యవస్థపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తామని డా. వంశీకృష్ణ ఆదేశాలమేరకు కాంగ్రెస్ నాయకులు అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షుడు దొడ్లనర్సయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, రిటైర్డ్ టీచర్ భరత్, తాలుకా అధ్యక్షుడు మహబూబ్‌అలీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి మల్లేష్, వార్డ్‌కౌన్సిలర్ గౌరీశంకర్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణా యాదవ్, టౌన్ ప్రధాన కార్యదర్శి ఎండీగౌస్‌పాషా, యూత్ కాంగ్రెస్ నాయకులు బాబా, ఎస్సీసెల్ నాయకులు ముత్యాలు, అమీర్, అంజి తదితరులు పాలొన్నారు.

కౌన్సిలర్ దాతృత్వం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

పట్టణపరిధిలోని సాయినగర్ కాలనీ కౌన్సిలర్ సుంకరి నిర్మళా బాలరాజు పలు సేవా కార్యక్రమాలలో ముందుంటూ కాలనీవాసులే కాక పట్టణ ప్రజల ఆధరాభిమానాలు పొందుతున్నారు. బుధవారం తన రాజకీయ గురువు, అభిమాన సీనియర్ నాయకులు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పోకల మనోహర్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అలాగే సాయినగర్ కాలనీలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల్ పంచి తన ధాతృత్వాని చాటుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతుల దుర్మరణం

నవతెలంగాణ- కల్వకుర్తి

మండలంలోని తుర్కలపల్లి గేటు సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు దుర్మరణం చెందారు. గ్రామం నుంచి వ్యవసాయ పొలం వద్దకు వెళుతున్న దుర్గయ్య, రామస్వామి అనే రైతులు ఇద్దరు మోటార్ సైకిల్‌పై వెళుతుండగా తుర్కలపల్లి గేటు సమీపంలో అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఇద్దరు రైతులు బలమైన గాయాలతో అక్కడికక్కడ మృతి చెందారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. ఇద్దరి మరణానికి కారణమైన కారు యజమానులు కారును ఆపకుండా వెళ్లిపోయారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి రూ. లక్షా విరాళం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని రేణుక ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణం కోసం ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని అడగగా తన వంతు సాయంగా రూ. లక్షా విరాళంగా ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. రూ. లక్షా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే బీరం అడిగిన వెంటనే ఆలయ పునర్నిర్మాణ కోసం లక్ష రూపాయలు ఇచ్చినందుకు మండల బీఆర్ఎస్ నాయకులకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షులు చిన్న రాములు, మాజీ గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు సోమిశెట్టి రాజశేఖర్, సీనియర్ నాయకులు తగిలి బాలస్వామి, అవ్వ గారి లక్ష్మయ్య, నాయకులు తగిలి వెంకటస్వామి, కురుమూర్తి, భరత్‌కుమార్, లక్ష్మయ్య, బిల్ల ఎల్లయ్య పాల్గొన్నారు.

నీళ్ల డ్రమ్ములో పడి బాలుడు మృతి

నవతెలంగాణ- తెలకపల్లి



నీటిడ్రమ్ములో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కారువంగ గ్రామానికి చెందిన గోపాస్ నిఖిల్(3) అనే బాలుడు బుధవారం తల్లిదండ్రులు లేని సమయంలో అన్నం తిని ప్లేటు కడిగేందుకు బకెట్ పైకెక్కి నీళ్ల డ్రమ్ములో నీళ్లు తీసుకోవడానికి ప్రయత్నిం చగా ప్రమాదవశాత్తు బాలుడు నీళ్ల డ్రమ్ములో పడి మృతి చెందినట్లు వారు తెలిపారు. బాలుడి మృతితో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

ఆటలతో ఐక్యమత్యం, దేశభక్తి పెంపొందుతుంది

- ఎస్సై ప్రదీప్ కుమార్

నవతెలంగాణ -తెలకపల్లి

ఆటలతో విద్యార్థుల్లో ఐకమత్యం, దేశభక్తి పెంపొందుతాయని స్థానిక ఎస్సై వి ప్రదీప్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కేకే రెడ్డి పాఠశాలలో క్రీడా సమ్మేళనం పోటీల ముగింపు సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు క్రీడలను ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, సంపూర్ణ ఆరోగ్యం, శారీరక దారుఢ్యం ఏర్పడతాయన్నారు. విద్యార్థులకు క్రీడా సమ్మేళనం నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి, పాఠశాల అకాడమిక్ సలహాదారులు కే రఘురాం రెడ్డి, ప్రిన్సి ఫాల్స్ డి ప్రభాకర్ ,బాలు వ్యాయామ ఉపాధ్యాయులు శివ, సాయి, బాలరాజు, కురుమూర్తి, నరేష్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రగతిని సూచించేలా పర్యటనలు ఉండాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు

క్షేత్రస్థాయిలో పర్యటించే అధికారులు, తమ పర్యటనలతో ప్రగతిని సూచించేలా పర్యటనలు ఉండాలని కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉపాధి పథకం అమలు, స్త్రీ స్వయం సహాయ బృందాల ఏర్పాటుకి ప్రోత్సాహం, వాటి పనుల అనుసంధానం, బ్యాంకు సహాయంతో పేదరిక నిర్మూలనా పథకం, హరితహారం నర్సరీల నిర్వహణ, ఉపాధి కూలీల మొబిలైజేషన్ డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తదితర పనులపై అదనపు కలెక్టర్ మనుచౌదరితో కలిసి కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో లేబర్ మొబిలైజేషన్ మాస్టర్ జనరేషన్ పనులు ఆశించినస్థాయిలో లేకపోవడంపై కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధిహామీ పనులను నిర్లక్ష్యం వహిస్తున్న ఏపీడీ చంద్రశేఖర్‌ను సస్పెన్షన్ చేయాలని డీఆర్డీఎపీడీని, కలెక్టర్ ఆదేశించారు. అచ్చంపేట ఏపీవో పర్వతాలుకు షోకాస్‌నోటీస్ జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సందర్శించిన ప్రాంతాలలో సందర్శించిన సందర్భంగా సూచించిన పనులు ఏ విధంగా జరిగాయో లేదు అని తెలుసుకుని, అసహనం వ్యక్తంచేశారు. తీరు మార్చుకోకుంటే తీవ్రస్థాయిలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నర్సరీల నిర్వహణ మొక్కల పెంపకం పై సస్పెండ్ చేస్తానని మేనేజర్లను హెచ్చరించారు. ఉపాధి హామీ పనులకు కూలీల సంఖ్యను పెంచి మస్టర్ జనరేషన్ వేగవంతం చేయాలని ఆదేశించారు. పురోగతి పనుల్లో వెనకబడ్డ మండలాల ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాలపై కలెక్టర్ సమీక్షించారు. మహిళా సంఘాలకు అందించే రుణాలను బ్యాంకుల్లో ఇబ్బందులు కల్గకుండా డీపీఎంలు మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలన్నారు. నూతనంగా మహిళా సంఘాలను ఏర్పాటుచేసి మహిళా సంఘాలను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు అందించే శిక్షణ వారికి ఉపయోగపడే రీతిలో యూనిట్ల లో నిర్వహణలో అవగాహన పెంచాలన్నారు. శ్రీనిధి ద్వారా ఎంతమంది మహిళా సంఘాలు లబ్ది పొందుతున్నారో తదితరాంశాలపై సమీక్షించారు. ప్రతి మాసం పురోగతిపై సమీక్ష ఉంటుందని వచ్చే సమావేశం నాటికి పురోగతి పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, పీడీ డీఆర్డీఏ నర్సింగరావు, ఏవో నటరాజ్, సెర్ప్ అదనపు పీడీ లక్ష్మీనారాయణ, డీపీఎం అరుణ డీఆర్డీఏ ఆధ్వర్యంలో పనిచేసే క్షేత్రస్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



కంటి వెలుగును ఉపయోగించుకోవాలి

- జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్

నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగును ప్రజలు ఉపయో గించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ అన్నారు. బుధవారం మండలపరిధిలోని పీహెచ్‌సీలో తాళ్లపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసి లబ్దిదారులతో మాట్లాడి క్యాంప్ రికార్డులని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కంటివెలుగు కార్యక్రమ లక్ష్యాన్ని విజయవంతం చేయాలని, అలసత్వం ప్రదర్శించకుండా నిర్దేశించిన లక్ష్యం దిశగా పనిచేయాలని వైద్యసిబ్బందికి సూచించారు. అనంతరం క్యాంప్ రికార్డులకు పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి అర్హులైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎమ్ డీపీవో రేణయ్య క్యాంప్ వైద్య అధికారి, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



బోధన ప్రణాళికలు విధిగా అమలు చేయాలి

- తొలిమెట్టు రాష్ట్రస్థాయి పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రశేఖర్

నవతెలంగాణ - తిమ్మాజీపేట

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బోధన ప్రణాళికలు విధిగా అమలు చేయాలని కనీస అభ్యాసన సామర్థ్యాలతో పాటు తరగతి గదికి సంబంధించిన అభ్యసన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తొలిమెట్టు రాష్ట్రస్థాయి పర్యవేక్షణ బృందం సభ్యులు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండ లంలోని గొరిట గుమ్మకొండ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను రాష్ట్ర తొలిమెట్టు పర్యవేక్షణ బృందం ఆయా పాఠశాలల్లో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ ప్రక్రియను మూడు నాలుగు, ఐదుతరగతుల విద్యార్థుల సామర్థ్యాలను, పదోతరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులలో అమలు చేస్తున్న పాఠ్య ప్రణాళిక అంశాలు బోధన పద్ధతులపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ మేరకు తొలిమెట్టు కార్యక్రమం పర్యవేక్షణలో భాగంగా ఒకటి, రెండు, మూడు తరగతుల బోధనలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు (ఎఫ్ ఎల్ ఎన్) రాష్ట్ర ప్రభుత్వం తొలిమెట్టుని చేపట్టినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాఠ్యప్రణాళికలను అందుబాటులో ఉంచుకొని తరగతి గదిలో విద్యార్థులకు బోధన పద్ధతులను తప్పనిసరిగా పాటించాలన్నారు. తల్లిదండ్రుల సమావేశాలను విధిగా నిర్వహించాలని, విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. పదోతరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగు పరిచేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్ రాజశేఖర్ రావు రాష్ట్రస్థాయి బృందం సభ్యులు మణికంఠ ఎంఈఓ శ్రీనివాసులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నిందితులను ఉద్యోగాల నుంచి తొలగించాలి

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ యాదవ్ డిమాండ్

తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రశ్న పత్రాల లీకేజీకి పాల్పడిన నిందితులను వెంటనే తమ ఉద్యోగాల నుంచి తొలగించాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ యాదవ్ డిమా ండ్ చేశారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశా లమేరకు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ నిరసననుద్దేశించి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అజయ్‌యాదవ్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి ఉద్యోగ భర్తీ చేయ కుండా ఎన్నికల ముందు నోటిఫికేషన్లు ఇచ్చిందని మళ్లీ పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్న పత్రాల లీకేజ్‌కి పాల్పడిన నిందితులను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిం చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ నాథం, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, జిల్లా సీనియర్ నాయకులు కాశన్న యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రేణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ నాయక్, పవన్, యూత్ కాంగ్రెస్ తాలుకా ఉపాధ్యక్షులు, నరేష్, ప్రధాన కార్యదర్శి రాజు, శేఖర్‌గౌడ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, మహబూబ్ అలీ, సీనియర్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసాద్ స్కీం నిర్మాణ పనుల పరిశీలన



అలంపూర్: జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల పరిధిలో ప్రసాద్ స్కీం కింద నిర్మిస్తున్న నిర్మాణ పనులను బుధవారం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, డిఇ ధనరాజ్ పరిశీలించారు. ప్రసాద్ స్కీం పనులతో పాటు ఆలయాలకు ప్రహరీ నిర్మించేందుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ సాదర స్వాగతం పలికి ఆలయలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట ఏఈ అనురాగ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రంగనాథ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా కాన్షీరాం జయంతి

అలంపూర్: మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాన్షీరాం స్ఫూర్తితో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి నాలుగుసార్లు ఒక మహిళ ముఖ్యమంత్రి అయ్యారని, ఆయన స్ఫూర్తితో అలంపూర్ నియోజకవర్గంలో బీఎస్పీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గం అధ్యక్షుడు బి.మహేష్, ఉపాధ్యక్షుడు యామని సుంకన్న, మండల అధ్యక్షులు దేవరపోగు నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు నాయుడు, మండల కార్యదర్శి నాగరాజు నాయుడు, కోనేరుమద్దిలేటి, సుదాకర్, అబ్రహము, ఆర్.నాగరాజు, సురేష్, యామని ఈదన్న, రవిరాజా పాల్గొన్నారు.



హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో నాగం శశిధర్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని అమ్మపల్లి గ్రామంలో బుధవారం మాజీమంత్రి నాగం జనార్ధన్ రెడ్డి కుమారుడు నాగం శశిధర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా నాగం శశిధర్ రెడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇతర పార్టీల నుంచి అమ్మపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, కృష్ణయ్య, వెంకట్ రెడ్డి మల్లయ్య బాలయ్య వారితోపాటు 30మంది గ్రామ యువకులు కాంగ్రెస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మపల్లిలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదని, చేసిన వాగ్దానాలు ఒక్కదాన్నీ నెరవేర్చలేదని, రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని గ్రామస్తులకు వివరించారు. పేదవారిని ఆదుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమని, ఆటువంటి కాంగ్రెస్‌ని ఈసారి అధికారంలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అర్థం రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్యగౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు దానం బాలరాజ్, పీసీసీ సభ్యులు బాలగౌడ్, మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, నాయకులు సహదేవ్ పాల్గొన్నారు.



ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు మొదటి పేపర్ ప్రశాంతంగా విద్యార్థులు పరీక్ష రాసినట్లు చీఫ్ సూపరిడెంట్ అన్నపూర్ణ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు పరీక్ష జరగనుండగా ఉదయం 8గంటల నుంచే విద్యార్థులను మండలంలోని వివిధ గ్రామాల నుంచి పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. నిమిషం నిబంధన అమలులో ఉండటంతో విద్యార్థులు ఉరుకులు పరుగుల మీద ఎగ్జామ్ హాలుకు చేరుకున్నారు. మొదటిరోజు 151 మంది విద్యార్థులకు గాను 143 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 8 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

తెలకపల్లి : మండలంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ఎస్ గురుకుల కళాశాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంపరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు గురుకుల కళాశాల చీఫ్ సూపరిడెంట్, ప్రిన్సిపల్ కొండపనేని సాయిలత తెలిపారు. ఈ పరీక్ష సెంటర్లో మొత్తం తెలకపల్లి మండలంలోని నాలుగు ఇంటర్మీడియట్ కళాశాలల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల జూనియర్ కళాశాల, కేజీబీవీ కళాశాల, మహా త్మ జ్యోతిబాపూలే బాలుర జూనియర్ కళాశాల, ఆర్‌జిరెడ్డి సహకార జూని యర్ కళాశాలల విద్యార్థులు ఉన్నారని తెలిపారు. మొదటి సంవత్సరం 324 మంది విద్యార్థులకు 311మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.13 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వారు తెలిపారు.

సమగ్ర విచారణ జరిపించాలి

- జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్



నవతెలంగాణ -కందనూలు

అమ్రాబాద్ మండలం మన్ననూర్ గురుకుల పాఠశాలలో మృతి చెందిన ఏడోతరగతి విద్యార్థి నిఖిత కుటుంబానికి న్యాయం జరగాలని, సిట్టింగ్ జడ్జితో సమగ్రవిచారణ జరిపించాలని జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని ఏవో శ్రీనివాస్‌కు సీపీఎం జిల్లా కమిటీ తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ.. నిఖిత మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిఖిత కుటుంబాన్ని ఆదుకోవాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు పొదిలి రామయ్య, అంతటికాశన్న తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ దీక్షలు ప్రారంభం



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం జై భీమ్ దీక్షల సమితి ఆధ్వర్యంలో వేసే జై భీమ్ దీక్షలు ప్రారంభం అయ్యాయి మర్చి 15 కాన్షీరాం జయంతి మొదలుకొని ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు వేసే దీక్షలు ఒకనెలపాటు నియమ నిష్టలతో కొనసాగిస్తారు. జై భీమ్ దీక్షల సమితి గౌరవ అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్ రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో దీక్షలు వేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ దీక్షా సమితి అధ్యక్షులు దేవరపాగా బంగారయ్య, ప్రధాన కార్యదర్శి కొత్త పరుశరాములు, సీనియర్ నాయకులు వడ్డేమాన్ విష్ణుమూర్తి, నల్లవెల్లి కృష్ణయ్య, కందుబట్ల నాగయ్య, మాజీ ఎంపీటీసీ కొత్త గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టుకు ఆహ్వానం

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ సబ్జెక్టుకు సంబంధించిన అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తును ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ తెలిపారు. అభ్యర్థులు ఎంఎస్సీ, ఫిజిక్స్ పూర్తి చేసి ఉండి పీజీలో కనిష్టంగా 55శాతం పర్సంటేజీ కలిగి ఉండాలని సెట్, నెట్, పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. ఈ నెల 17న సాయంత్రం నాలుగు గంటల వరకు అభ్యర్థులు కళాశాలలో తమ దరఖాస్తును ఇవ్వవలసిందిగా కోరారు.

నష్టపోయిన రైతును ప్రభుత్వపరంగా ఆదుకోవాలి

నవతెలంగాణ -వంగూరు

సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉప్పలపాడు గ్రామాన్ని సందర్శించి రైతుని పరామర్శించి వివరాలు సేకరించారు. వంగూరు మండలం ఉప్పల పహాడ్ లో సర్వే నెంబర్ 13లోని పొలంలో సుంకరి సైదులు గౌడ్ అనే రైతు పొలం కౌలుకు తీసుకొని పొలంలో పల్లిపంట వేసి రాత్రి పగలు అనక కష్టపడి పంట పండిస్తే చేతికొచ్చిన పంటను దగ్ధం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకదగ్గర కుప్ప పోసుకొని పల్లి యంత్రంతో పట్టడానికి సిద్ధం చేసు కున్నా, ఇదే అదును చూసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి సమయంలో నిప్పు పెట్టినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు సర్వేచేసి ప్రభుత్వం తరపున రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతా ఆంజనేయులు, మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, రాములు, నాగ య్య, బుచ్చయ్య, చందర్, శ్యామలయ్య, రమేష్‌రెడ్డి, కవిత తదితరులు ఉన్నారు.



మోసాలను అరికట్టేందుకు ..
ఆశ్రా వెబ్సైట్‌ను సంప్రదించాలి : కలెక్టర్



ధరూర్ : సమాజంలో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు ఆశ్రా వెబ్సైటు ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం మార్చి 15 ప్రపంచ వినియోదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఆశ్రా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మోసాలు, వస్తూ ఉత్పత్తిలో నా ణ్యత లోపం, ఆభర ణాల కొనుగోలు విషయంలో నాణ్యత లోపం ను గుర్తించడానికి బీఐఎస్ హాల్ మార్క్ కలిగిన ఆభరణాలను మాత్రమే కొను గోలు చేయాలని, కొను గోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రసీదు పొందాలని అన్నారు.మరింత సమాచారం కోసం www.aasraa.in ను సంప్రది ంచాలన్నారు. కార్యక్రమంలో పౌర సరపరా అధికారి రేవతి, స్త్రీ శిశు సంక్షేమాధికారి ముసాయిదా బేగం, డీ ఎం ప్రసాద్ రావు, డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్‌జగదీష్,జనరల్ సెక్రెటరీ మహేష్, రంగు భరత్ పాల్గొన్నారు.

వాహనాల నంబరు ప్లేట్లపై స్పెషల్ డ్రైవ్ : ఎస్సై



ధరూర్ : గద్వాల నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై, నెంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ కూడలిలో గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ తన సిబ్బంది ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడు తూ... నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రజల వాహనాలకు నంబర్ ప్లేట్స్ ఉండాలని, వాహనం నెంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. వాహనాలకు నెంబర్ ప్లేట్ పెట్టకపోవడం వలన నేరగాళ్లకు అవకాశం కల్పించిన వారవుతారని ఈ విషయాన్ని వాహనదారులు గుర్తించాలని సూచించారు. పట్టణం వ్యాప్తంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రతి రోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు. వాహనాలపై పెండింగ్ ఉన్న చలాన్లను తప్పకుండా క్లియ ర్ చేయాలని కోరారు. ప్రతీఒక్కరు వాహనానికి నెంబర్ ప్లేట్ కచ్చితంగా కలిగి ఉండాలని, లేని పరిస్థితుల్లో వాహన యజమానులకే ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. నేరాలకు పాల్పడే వారు మాత్రమే ఎక్కువగా నెంబర్ ప్లేట్లు లేకుండా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితులను తెచ్చుకోవద్దని వాహనదారులకు సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు డ్రైవ్ చేస్తున్నారని, ఇది చాలా ప్రమాదం అని అన్నారు. ప్రతి ఒక్కరూ వాహనం యొక్క సంబంధిత పత్రాలు వెంటే ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్, గోపాల్ పాల్గొన్నారు.

పాదయాత్ర టైటిల్ సాంగ్ విడుదల

ధరూర్ : ఉదయం నడిగడ్డ హక్కుల పోరాట సమితి తలపెట్టిన పాదయాత్రకు సంబంధించిన పాదయాత్ర టైటిల్ సాంగ్‌ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ విడుదల చేశారు. నడిగడ్డ ప్రాంతం డెబ్బై ఏండ్ల నుంచి ఒకే కుటుంబ పాలనకింద నలిగిపోయి ఇక్కడి ప్రజల ఘోషను జనాల ఆర్తనాదాలను ఎండగట్టుతూ రేపటి బహుజన నాయకత్వం బలపడి గద్వాల కోటపై బహుజనుల జెండా ఎగరవేయుటకు ఈ పాదయాత్ర మొదలైందని గొంగళ్ల రంజీతన్న అన్నారు.సాహిత్యం నాటి స్వాతంత్ర్య ఉద్య మాల నుంచి మొన్నటి తెలంగాణ ఉద్యమాల వరకు పాటనే బలమైన ఫిరంగి పాట ప్రజలకు ఊపిరి జనాలకు జవసత్వం సమాజానికి సత్తువ అని మాట్లాడారు. ఈ సందర్భంగా పాట రాసిన కవి అవనిశ్రీ ని కొనియా డుతూ ఇక్కడి మట్టి మనుషుల సాహిత్యాన్ని ఇక్కడి ప్రజల ఘోషను ఇక్కడొ మాండలీకాలను ప్రజల యాసలో తెలియపరుస్తూ కవిత్వం రాస్తున్న ని ఖార్సయిన తెలంగాణ కవి అవనిశ్రీ అన్నారు. మద్దూరి నగేష్ బాబు అవా ర్డు, జాతీయ స్థాయి కవితల పోటీలో విజేతగా నిలిచినందుకు వచ్చిన పురస్కారం సందర్భంగా ప్రేమతో సన్మానం చేసి కేక్ కట్ చేసి మనసారా అభినందనలు తెలిపారు మరియు ప్రతిభ ఎక్కడున్న గుర్తింస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు,కార్యదర్శి లవన్న,మల్దకల్ మండల అధ్యక్షులు విష్ణు, ధరూర్ మండల అధ్యక్షులు గోవింద్ నెట్టెంపాటు, ప్రేమరాజు, రంగస్వామి,అంజనేయులు, గోపాల్, లక్ష్మన్న, నజూముల్ల, తిమ్మప్ప, భూపతి, నేతన్న, ఇంకా ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

పాఠకుల హామీ నెరవేర్చిన చైర్మన్



నవతెలంగాణ- ధరూర్

గద్వాలలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులు గ్రంథాలయంలో తమకు సరిపడా కుర్చీలు కావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్ గౌడను మంగళవారం కోరారు. ఇందుకు స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్ గౌడ బుధవారం రూ.20వేలు ఖర్చులతో మొత్తం32 కుర్చీలను తెప్పించి గ్రంథాలయానికి వచ్చే వారికి సమకూర్చాడు. తక్షణమే స్పందించి తెప్పించినందుకు పాఠకులు గ్రంథాలయ సంస్థ చైర్మన్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు గట్టు శ్రీనాథ్ మరియు గ్రంథాలయ పాఠకులు గ్రంథాలయ అధికారి రామాంజనేయులు, పార్ట్ టైం స్వీపర్స్ గోపాల్, భరత్ బాబు పాల్గొన్నారు.

రాష్ట్ర వర్క్ షాప్‌లో బాల్‌రాం

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సీఐటీయూ రాష్ట్ర వర్క్ షాప్ లో నారాయణపేట జిల్లా సీఐటీయూ కన్వీనర్ బాల్‌రాం హాజరై మాట్లాడుతూ పేట జిల్లాలో కార్మికుల స్థితిగతులపై మాట్లాడారు. కార్మిక సమస్యలపై జిల్లాలో చేస్తున్న పోరాటాలను వివరించారు. ఈ వర్క్ షాప్ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, 33 జిల్లాల సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ఉండవల్లి : ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు ఫస్ట్ ఇయర్ తెలుగు పరీక్ష నిర్వహించినట్లు చీప్ సూపర్డెంట్ పద్మావతమ్మ తెలిపారు. మనపాడు మండల కేంద్రంలోని గంగుల ధర్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 118 మంది గాను 114 మంది హాజరైనట్లు చీప్ సూపరింటెండెంట్ పద్మావతి తెలిపారు. ఇటిక్యాల మండలంలోని గురుకుల విద్యార్థులు మనపాడు మండల కేంద్రంలోని కాలేజీ విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. కాలేజీ బయట 144 సెక్షన్ విధించినట్లు పోలీస్ శాఖ మధ్య పరీక్షలు నిర్వహణ చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఘనంగా ఫ్రీ స్కూల్ మేళా



ఊట్కూర్ : మండలంలోని తిప్రస్ పల్లి గ్రామంలోని ఒకటి, రెండో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఫ్రీ స్కూల్ మేళా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సుమంగళ హాజరై మాట్లాడుతూ సెంటర్‌ల లో పిల్లల చేత యాక్టివిటీ చేయించడంతో భాష ,గణితం, శారీరక ,మనసిక, సాంఘిక అంశాలను పెంపొదించి బడికి సంసిద్ధం చేయటం హర్షణీయమన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ లో కల్పించే సౌకర్యాలపై ఆమె వివరించారు. 3 ఫ్లస్ పిల్లలను బడికి తయారు చేయడం పిల్లలకు వారి తల్లిదండ్రులు అంగన్వాడీ సెంటర్లకు పంపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత ప్రథం ఫౌండేషన్ సూపర్వైజర్ వైష్ణవి అంగన్వాడీ టీచర్లు , ఆయాలు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



ధరూర్ : ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరీక్షల నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారం భం కాగా గద్వాల లోని జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. మొదటి సంవత్సరం 498 మంది విద్యార్థు లలో 470 మంది హాజరయ్యారని 28 మంది గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు , టాయిలెట్ , విద్యుత్తు , వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ నిర్వాహకులకు ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. కార్య క్రమంలో ఇంటర్మీడియట్‌నోడల్‌అధికారి హృదయ రాజ్ పాల్గొన్నారు.

మార్చి చివరి వరకు పనులు పూర్తిచేయాలి

ఇంటర్మీడియట్ బాలికల ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణ పనుల్లో మిగిలిన పనులను మార్చి చివరి వరకు పూర్తి చేసి ప్రారంబానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వబాలికల కళాశాల నిర్మాణ పనులను ప ర్యవేక్షించారు. రూమ్ లన్నింటిని పరిశీలించారు. కోట గో డకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ భవన నిర్మాణ ప ను లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కళాశాల భవ నానికి దగ్గరలో ఉన్న కంప చెట్లను తొలగించి, మధ్యలో ఉన్న స్థలంలో గ్రీనరి ఏర్పాటు చేసి మొక్కలు నాటాలని, టాయిలెట్స్‌కు డోర్లు ఏర్పాటు చేసి పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిం చారు. అనంతరం నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయ పనులను పరిశీలించారు. కార్యాలయం , మీటింగ్ హాలు , కలెక్టర్ చాంబర్ , వీడియో కాన్ఫరేన్స్ హాలు , సము దాయంలో ఉన్న పెండింగ్ పనులు పూర్తి చెసి ప్రారంబానికి సిద్ధం చేయాలన్నారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రీనరిని పరిశీలిస్తూ మధ్య మధ్యలో పెద్ద మొక్కలు పెట్టాలని ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు, ఈ కార్యక్రమములో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజ్ , ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, డీఈ కిరణ్ కుమార్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

ప్లాట్‌ల పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలి

జోగుళాంబ గద్వాల జిల్లాలో రాజీవ్ స్వగృహ కార్పొరే షన్ అంబర్ టౌన్ షిప్ ప్లాట్ ల పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.బుధవారం రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అంబ ర్ టౌన్ షిప్ ప్లాట్ లకు సంబం ధించి సంబందిత అధికా రులతో మ్యాప్‌ను పరిసీలించి,తగు సూచనలు చేశారు. యాక్షన్ అయిన 202 ప్లాట్లలో ఇంటర్నల్ సీసీ రోడ్లు ,డ్రైనేజీలు , ఎలక్ట్రిసిటీ, అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేయ ుటకు చర్యలు తీసుకోవాలని, వీధి లైట్ల కోసం కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయుటకు చర్యలు చేప ట్టాలని సూచిం చారు. మిగిలి పోయి న 54 ప్లాట్ల కు సం బంధించి మార్కింగ్ వేసి చూపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ నర్సిములు, మున్సిపల్ ఇంజినీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





జిల్లాలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి : జెడ్పీ చైర్‌పర్సన్



నారాయణపేట టౌన్ : వేసవికాలం ప్రారంభమ గుచున్న సందర్భంలో పేట జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నారాయ ణపేట జెడ్పీ చైర్‌పర్సన్ కలాల్ వనజ ఆంజనేయులుగౌడ్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ కోడ్ ఉన్న సందర్భంగా పూర్తిస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించలేక పోయామని అయినను ఆయా శాఖల ప్రగతి నివేదికలు చదివించి శాఖా పరంగా ఉన్న సమస్యలను తీర్చినట్లు తెలిపారు. గ్రామీణ అభివద్ధి శాఖ, మిషన్ భగీరథ, ఇంట్రా గ్రేడ్, పశుసంవర్ధక శాఖ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, మత్స్యశాఖ, అటవీ శాఖ నివేదికలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాలలో ఎక్కడైనా నీటి సమ స్య ఉన్నచో ఇతర ఇతర సమస్యలు ఉన్నచో వారం రోజుల లోపల పరిష్కరిం చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జెడ్పీ వైస్ చైర్మన్ జీ. సురేఖ మాట్లాడుతూ మరికల్ మండలంలో చాలా చోట్ల మిషన్ భగీరథ నీరు రావడం లేదని 9, 10 వార్డులలో అసలు నల్లాలు బిగించలేదని తెలిపారు. స్పందించిన ఈ ఈ ఇంట్రా క్షేత్రస్థాయిలో పరిశీలించి వారం రోజులలో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ సమీక్ష సందర్భంగా కోసి జెడ్పిటిసి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పరిశుద్ధ కార్మికులు గత నాలుగు నెలల నుంచి జీతాలు రావడం లేదని త్వరగా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సమీక్ష సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్మన్ మాట్లాడుతూ గ్రామాలలో పశువులకు చికిత్స నిమిత్తం వెళ్లినప్పుడు మందులు అన్ని బయటికి రాస్తున్నారని శాఖా పరంగా ఎలాంటి మందులు రావడం లేదా అని ప్రశ్నించారు. డీఎంహెచ్ఓ మందులు ఆరోగ్య కేంద్రం ద్వారానే ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఏవైనా అందుబాటులో లేని మందులు బయటికి రాసి ఉంటారని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు పి. అంజలి రాములు ముదిరాజ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ పాదయాత్రకు తరలిరండి

• నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



ధరూర్ : నడిగడ్డ ప్రజల కోసం ప్రజల ఆకాంక్షల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం లిఆత్మగౌరవ పాదయాత్రను బహుజన నాయకుడు గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 17న గట్టు మండలంలోని బోయల గూడెం నుంచి ప్రారంభిస్తునట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు కేటిదొడ్డి అంజి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నడిగడ్డ ప్రజా సమస్యల పరిష్కారం కొరకే ప్రశ్నించే గొంతుకగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి లిజిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ను ప్రారంభిస్తున్నట్లు నడిగడ్డ ప్రజా సమస్యలపై కొనసాగే ఈ పాదయాత్ర ను విజయవంతం చేయాలని కోరారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు, ఉపేంద్ర, దస్తగిరి గౌడ్, భీమన్న గౌడ్, ఉళ్లిగప్పపాల్గొన్నారు.

18న షాపుల వేలం

గట్టు : గట్టు గ్రామస్తులకు తెలియజేయునది18-03-2023న (శనివారం) ఉదయం12గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం గట్టు ఆవరణలో ఉదయం గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన తొమ్మిది షాపులు వేలం ఈ క్రింది షరతుల మేర నిర్వహించబడును, ఆసక్తి గల వారందరూ నిబంధనలకు లోబడి పాల్గొన వలసిందిగా కోరనైనది. ఏడు షాపులు పెద్దవి 50 వేల రూపాయలు డిపాజిట్ కిరాయి రూ.5000, రెండు షాపులు చిన్నవి డిపాజిట్ రూ.40000 కిరాయి 4000, షరతులు9 షాపులలో ఒక షాపు చిన్నది ఎస్సీలకు కేటాయించబడినది. ఆసక్తిగల ఎస్సీ వాళ్ళు డిపాజిట్ ప్రవేశ రుసుం చెల్లించి పాల్గొనవచ్చు వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5000 ప్రవేశ రుసుం చెల్లించి దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ప్రవేశ రుసుం తిరిగి వాపాస్ ఇవ్వబడదు వేలం లో పాల్గొనే వ్యక్తి గట్టు గ్రామానికి చెందిన వ్యక్తి అయి ఉండి ఆధార్ కార్డు గట్టుదే ఉండవలెను గ్రామపంచాయతీకి ఎలాంటి పన్నులు బకాయి ఉండకూడదు డిపాజిట్ కట్టిన వారు దరఖాస్తు ఇచ్చిన వారు మాత్రమే వేలంలో పాల్గొనుటకు అర్హులు. వేలం పాటలో షాపు పొందిన వారు డిపాజిట్ వాపాస్ ఇవ్వబడదు ప్రతినెల 5న కిరాయి గ్రామపంచాయతీ నిధికి జమ చేసి రసీదు పొందాలి. మూడు నెలల కిరాయి చెల్లించని ఎడల మీరు డిపాజిట్ చేసిన సొమ్మును వాపాసు ఇవ్వకుండా తిరిగి ఆ షాప్‌కు వేలం వేయబడును. తదుపరి మీ అభ్యంతరాలు అక్షేపనాలు చెల్లా నేరవువేలంపై సర్పంచ్ అధికారులకు వాయిదా వేయుడానికి పూర్త హక్కు కలదు.పై నియమ నిబంధనలు గ్రామపంచాయతీ సర్పంచ్ సభ్యులు ఆమోదంతోనే జరుగుచున్నది.

నదిలో శ్రీశైల యాత్రికుడు మృతి

అలంపూర్ : ప్రమాదవశాత్తు తుంగభద్ర నదిలో మునిగి శ్రీశైల యాత్రికుడు మృతి చెందిన ఘటన బుధవారం అలంపూర్ పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మక్తల్ మండలం సంగంబండ గ్రామానికి చెందిన సిద్దిరామ్(22) కొంతమంది యువకులు శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లే ప్రయాణంలో స్నేహితులతో కలిసి అలంపూర్ సమీపంలోని తుంగభద్ర నదిలో ఈదుకుంటూ వెళ్లే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మృతుడు నదిలో మునిగి గల్లంతయ్యారని తెలిపారు. జాలర్ల సహాయంతో మృతదేహాన్ని బయటికితీసి తల్లిదండ్రులకు సమాచారం అందించి అప్పగించినట్లు పేర్కొన్నారు. సిద్దిరావమ్ తండ్రి మల్లప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

బడి మానేసి పొలం పనులకు వెళ్లొద్దు

• ఎస్పీ కె. సృజన

నవతెలంగాణ - గట్టు



ఉపాధ్యాయులు అందిస్తున్న వెలుగులను విద్యార్థినిలు స్వీకరించాలని, బడి మానేసి పొలం పనులకు వెళ్లొద్దు ఎస్పీ కె. సృజన అన్నారు. బుధవారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో బాగంగా గట్టు మండల మిట్ట దొడ్డి, చాగదొన, చిన్నోని పల్లి, ఇందువాసి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్, జామెట్రీ బాక్స్, కంపాస్ బాక్స్ పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ కె. సృజన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు బాగ చదువుకోని ఉన్నత స్థాయికి చేరాలని, ఎవరూ కూడా బడి మానేసి పొలం పనులకు వెళ్లవద్దని, ఉపాధ్యాయులు అందిస్తున్న వెలుగులను స్వీకరించి భవిష్యత్ కలలను సాకారం చేసుకోని తల్లిదండ్రులకు అండగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా గట్టు మండలం మిట్ట దొడ్డి, చాగ దోన, చిన్నోనిపల్లీ, హిందువాసి గ్రామాలలోని 8 ప్రభుత్వ పాఠశాలలలో 17వందల మంది విద్యార్థులకు లక్ష 40 వేల రూపాయల విలువగల జామెట్రీ బాక్స్ లు, కంపాస్ బాక్స్ లు మరియు ఆయా స్కూల్స్ కు క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్ బోర్డ్స్, రింగ్ బాల్స్, స్కిప్పింగ్ రోప్స్ ను జిల్లా ఎస్పీ విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఒకప్పటిలాగా లేవని ఇప్పుడు అన్ని సౌకర్యాలతో మంచి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో కొనసాగుతున్నాయని , విద్యార్థులు ఉపాధ్యాయు లు అందిస్తున్న వెలుగులను స్వీకరించి పట్టుదల, దృఢ సంకల్పం తో , క్రమశిక్షణ తో చదివి భవిష్యత్ కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఎవరు కుడా బడి మానేసి పొలం పనులకు వెళ్ళవద్దు అని అన్నారు. పాఠశాలలలో విద్యార్థులు విద్యర్థినిల పట్ల సోదరభావం మెలగాలని, ఎవరూ కూడా ఇంట, బయట ఇతరు లను లింగ భేదం తో చూడవద్దు అనీ సూచించారు. పోలీస్ శాఖ అందిస్తున్నా వస్తువులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, అలాగే ఆటవస్తువులు వినియోగించుకొని క్రీడలలో రాణించాలని సూచించారు. కొందరు విద్యార్థులు ఒకసారి చెపితే గుర్తు పెట్టుకుంటారు, కొందరు రెండు సార్లకు, కొందరు పది సార్లకు చెపితే గుర్తు పెట్టుకుంటారు అని ఎవరు నిరుత్సాహ పడాల్సిన లేదని, నిత్యం సాధన చేస్తూ ఉంటే ఉన్నత స్థాయి కి చేరుకుంటారని తద్వారా తల్లి దండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో బాగంగా విద్యార్థులతో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని ఎస్పీ అన్నారు.విద్యార్థులు భద్రతకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా మౌనం విడి నిర్భయంగా బయటకు వచ్చి ఉపాధ్యాయులకు తెలియజేసి వేధిం పుల నుండి బయటప డాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాల లలో చదువులలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులను జిల్లా ఎస్పీ సన్మానించా రు. ఈ కార్యక్రమంలో ఎస్పి ఇన్స్పెక్టర్ శివకుమార్ గద్వాల్ సిఐ చంద్ర శేఖర్, గట్టు ఎస్సై పవన్ కుమార్ , ఆయా పాఠశాలల హెచ్ఎంలు చంద్ర శేఖర్, కురుమయ్య, జగదీశ్వర్, రుకంతుల్లా, అయ్యస్వామి, ప్రభాకర్, శ్రీవాణి, రాంబాబు లు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ చేయాలి

- అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్

నవతెలంగాణ- బల్మూరు

అమ్రాబాద్ మండలం మన్ననూర్ బాలికల ఎస్సీ గురుకులంలో ఆత్మహత్య చేసుకున్న నిఖిత మృతి పట్ల న్యాయ విచారణ జరిపించాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాస్తారోకో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, బిజెపి, కాంగ్రెస్ ఎమ్మార్పీఎస్ ప్రజా సంఘాలు పాల్గొన్నా రు. రాస్తారోకో సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్య నాయక్ మాట్లాడుతూ .. ఈ నెల 6న గురుకులం బాలికల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న నిఖిత అనే అమ్మాయి ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఎందుకు వచ్చింది అనేది తెలియాల్సి ఉందన్నారు. ఈ విషయాల పట్ల పూర్తిస్థాయిలో విచారణ చేసి వాస్తవాలను వెలికి తీయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ.. అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటే పోస్టుమార్టం ఎలా నిర్వహిస్తారని.. వారు ప్రశ్నించారు ఉదయం 6 నుంచి సాయంత్రం 5 వరకే పోస్టుమార్టం చేయాలని నిబంధనలు ఉన్న ఉల్లంఘించి పిఎం చేయించిన పోలీసులు ప్రభుత్వ అధికారులు ఇట్టి విషయం పట్ల స్పందించాలన్నా రు. రి పోస్టుమార్టం నిర్వహించి నిఖిత చావు పట్ల వాస్తవాలు వెలికి తీయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాశన్న యాదవ్ మాట్లాడు తూ.. నికిత చావుకు కారణమైన వారిని రిమూవ్ సర్వీస్ చేస్తూ ప్రభుత్వం నుంచి తొలగించాలని కఠినమైన శిక్షణ విధించి శిక్ష వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి మా ట్లాడుతూ .. నికిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అఖిలపక్ష పార్టీలు పోరా టం చేస్తాయని వారు అన్నారు. వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషయా ఇవ్వా లని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 16న అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో పెద్ద ఎత్తున సడక్ బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందరూ రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఖదీర్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు లాల్ మహమ్మద్, ఆంజనేయులు, బాలిస్వరయ్య, వెంకటయ్య, జై భారత్ నాయకులు లక్ష్మేశ్వర్, ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్, ఎంఎస్పీ జిల్లా నాయకులు గుట విజయ్, చింత మాసన్న , ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, ఉదయ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

